**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:20 | గురువారం ఆగస్ట్ 14 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## తెలంగాణపై కేంద్రం వివక్ష: మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్: తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు, పేజి 2లో ▶

## కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకంపై స్టే.. సుప్రీం సంచలన తీర్పు



2లో▸

# పులివెందుల ప్రజలు అరాచకం నుంచి బయటపడుతున్నారు: చంద్రబాబు



అమరావతి: పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయటపడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు.

“వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారు” అని చంద్రబాబు పేర్కొన్నారు.

మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ..

రాఖీ పండగకు రికార్డు స్థాయిలో మహిళల ప్రయాణాలు



2లో▸

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, అమీర్‌పేట్, పంజాగుట్ట, బోరబండ, యూసఫ్ గూడా, దుండిగల్, గండిమైసమ్మ, మల్లంపేట, బహదూర్‌పల్లి, సూరారం, కొంపల్లి, సుచిత్ర, జీడిమెట్ల,

2లో▸

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

## ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

## డిప్యూటి సీఎం భట్టికి కెటిఆర్ సవాల్





డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలు విమానాల దారి మళ్లింపు



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలు విమానాలను దారి మళ్లించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 9 విమానాల్లో విజయవాడకు 5, బెంగళూరుకు 3, తిరుపతికి ఒక విమానాన్ని మళ్లించారు. హైదరాబాద్ నుంచి బయల్దేరాల్సిన మూడు విమానాలను తాత్కాలికంగా రద్దు చేశారు. అయితే మళ్లించిన వాటిలో 7 విమానాలు తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు
యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు
ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు
యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు



2లో▸

# టారిఫ్‌ల వేళ..

## అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ..!



- ప్రధాని మోదీ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం అమెరికా వెళ్తున్నారు.
- ట్రంప్ మొదట 25% సుంకం విధించారు, అది ఇప్పటికే అమలులో ఉంది. మిగిలిన 25% సుంకాలు ఈ నెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో భారత్‌పై 50 శాతం సుంకం విధించారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ . ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల నిమిత్తం ప్రధాని మోదీ యూఎస్‌కు వెళ్లనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సహా పలువురు విదేశీ నేతలతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరపాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. జెలెన్‌స్కీ, మోదీ ఇటీవలే ఫోన్‌లో మాట్లాడుకున్న విషయం సంగతి తెలిసిందే. న్యూయార్క్ వేదికగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబరులో జరగనుంది. దీనికి ప్రపంచదేశాల నాయకులు హాజరుకానున్నారు.

రష్యా తో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండటంతో భారత్‌పై ట్రంప్ మండిపడుతున్నారు. ఈ క్రమంలో భారత్‌పై 25శాతం సుంకాలు విధించిన ట్రంప్ దాన్ని 50శాతానికి పెంచారు. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. మిగిలిన 25శాతం టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీనికి ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని న్యూఢిల్లీ చర్చలు జరుపుతోంది.

## నామినేటెడ్ పదవులు రానివారు నిరాశ చెందొద్దు: మంత్రి లోకేశ్



అమరావతి: నామినేటెడ్ పదవులు రానివారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తులో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. పులివెందులలో 45 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని.. దీన్ని చూసి వైకాపా ఓర్వలేకపోతోందన్నారు. రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరతామని చెప్పారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని మంత్రి తెలిపారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం..



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం

మొదటిపేజీ తరువాయి

జగద్గిరిగుట్ట, బాలానగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, జవహర్ నగర్, బొల్లారం, ప్యాట్నీ, పారడైజ్, చిలకలగూడ, మారేడుపల్లి, కోఠి, సుల్తాన్ బజార్, బేగంబజార్, నాంపల్లి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్, నారాయణ గూడ, ట్యాంక్ బండ్, సైదాబాద్, చంపాపేట్, సరూర్ నగర్, సంతోష్ నగర్, లంగర్ హౌస్, గుడిమల్కాపూర్, గోల్కొండ, జియాగూడ, మెహదీపట్నం, ఆసిఫ్ నగర్, పాతబస్తీ, చార్మినార్, బహదూర్‌పురా, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, బార్కస్, ఉప్పుగూడ, ఛత్రినాక ప్రాంతాల్లో వర్షం పడుతోంది. దీంతో నగరవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో బుధ, గురువారాల్లో ఒంటిపూట బడులు నడపాలని ఆదేశించారు. పిల్లల్ని మధ్యాహ్నం ఇంటికి పంపించేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐటీ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి బుధవారం ఇంటి నుంచి పని చేసే అవకాశం ఇవ్వాలని ఆదేశిస్తూ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కుండపోత వానలతో నగరంలోని రోడ్లు జలమయమై, ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందనే అంచనాలతో సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది.

## కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకంపై స్టే.. సుప్రీం సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది.

## తెలంగాణ ఆర్టీసీ..

### రాఖీ పండగకు రికార్డు స్థాయిలో మహిళల ప్రయాణాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండగ సందర్భంగా తెలంగాణలో మహిళలు రికార్డు స్థాయిలో ఆర్టీసీ లో ప్రయాణాలు సాగించారు. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నట్లు ఆర్టీసీ వెల్లడించింది. ఈ మేరకు వివరాలను ఆ సంస్థ ఎండీ సజ్జనార్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

"రాఖీ పండగ నాడు (ఆగస్టు 9) 45.62లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ప్రయాణించారు. 11న అత్యధికంగా 45.94లక్షల మంది రాకపోకలు సాగించారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి. గతేడాది రాఖీ పండగకు 2.75కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేశాం. అప్పటితో పోలిస్తే 92.95లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ ఏడాది బస్సులు 2.28 కోట్ల కిలోమీటర్లు తిరిగాయి. గతేడాదితో పోలిస్తే 53 లక్షల కిలోమీటర్లు అదనం" అని ఆర్టీసీ పేర్కొంది.

మంత్రి పొన్నం హర్షం

మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో సోదర, సోదరీమణుల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ పండగ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన ఆర్టీసీ అధికారులు, సిబ్బంది మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. విపరీతమైన రద్దీలోనూ ఉచిత బస్సు పథకాన్ని విజయవంతంగా అమలు చేశారని ప్రశంసించారు. ముందస్తు ప్రణాళికతో పాటు నిబద్ధతతో పనిచేయడం వల్లే లక్షలాది మంది ప్రయాణికులను సిబ్బంది క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చారని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్



పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని..లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా (%ఖూ%) భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు.

భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ...రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధాని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని దిల్లీ, మాస్కోల నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు.

మరో వైపు 15వ తేదిన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

## పౌరసత్వం తీసుకోక ముందే ఓటర్ల జాబితాలో సోనియా పేరు: భాజపా

భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు.

భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. "భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

మొదటిపేజీ తరువాయి

యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేడు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

## తెలంగాణపై కేంద్రం వివక్ష: మంత్రి శ్రీధర్ బాబు

మొదటిపేజీ తరువాయి

రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు.

ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## గవర్నర్ నుంచి డిగ్రీ తీసుకోవడానికి నిరాకరించిన విద్యార్థిని..



తమిళనాడు లోని మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి డిగ్రీ పట్టాలు అందిస్తుండగా విద్యార్థులంతా వరుసగా వచ్చి..వాటిని తీసుకుంటున్నారు. అయితే జీన్ జోసెఫ్ అనే ఓ విద్యార్థిని మాత్రం గవర్నర్ పిలుస్తున్నా పట్టించుకోకుండా పక్కనే ఉన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ నుంచి డిగ్రీని అందుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మరింది.

సదరు విద్యార్థిని గవర్నర్ పట్ల వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ విధంగా ప్రవర్తించిన విద్యార్థిని జీన్ జోసెఫ్‌ను అధికార డీఎంకే పార్టీకి చెందిన నాగర్‌కోయిల్ డిప్యూటీ సెక్రటరీ ఎం రాజన్ భార్యగా గుర్తించారు. గవర్నర్‌కు అధికార డీఎంకే ప్రభుత్వానికి మధ్య ఉన్న భేదాభిప్రాయాల కారణంగా ఆమె ఉద్దేశపూర్వకంగానే స్టేజీపై ఈ విధంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది.తమిళనాడు ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి కి మధ్య కొంతకాలంగా అభిప్రాయ భేదాలు కొనసాగుతున్నాయి. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోను ఆయన తీరు మారలేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఈ చర్యను రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఇటీవల సుప్రీం తీర్పు వెలువరించింది.

# గొల్లపల్లి పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13 శంకరపట్నం**

శంకరపట్నం మండలం గొల్లపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటయిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే 20 లక్షల వ్యయంతో ఈ పంచాయతీ



భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సిహెచ్ పద్మ, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారి తిరుపతి, ఎగ్గని రమేశ్, ఖాజామొహినుద్దీన్, బి.శ్రీనివాస్ రెడ్డి, గొట్టె మధు, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇల్లు గృహప్రవేశం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



యాదగిరిగుట్ట పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గృహప్రవేశం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గన్నీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మాధకద్రవ్యాలు, డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు. మాధకద్రవ్యాల వల్ల యువత చెడు దారులు పడుతున్నారని. మాధకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండలన్నారు.

# సమస్యలు ఉన్న చోటులో అధికార యంత్రాంగంతో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

- **మల్లేపల్లి పట్టణంలో వర్షాల ప్రభావాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 నల్గొండ జిల్లా.కొండమల్లేపల్లి**

ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మల్లేపల్లి పట్టణంలో పలు ప్రాంతాలు నీటమునిగిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, ఈరోజు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని ప్రభావిత ప్రాంతాలను పర్యటించి,



పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటగా అధికారులు, పంచాయతీ సిబ్బందితో సమావేశమై, వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలపై సమగ్ర నివేదికను కోరారు. పట్టణంలోని తక్కువ భూభాగాలు, ప్రధాన రహదారులు, కాలనీలలో నిల్వ నీటిని తక్షణమే తొలగించేందుకు సూచించారు. అలాగే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి కాల్వలను శుభ్రపరచడం, తాత్కాలిక పంపులు అమర్చడం, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్న బాలు నాయక్,సహాయక చర్యలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, తక్షణ సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో టిపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, , స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ఇంజినీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అలుగునూర్‌లో వర్షం బీభత్సం రహదారులు నీటమునిగి, ప్రజల ఇబ్బందులు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, ఆగస్టు 13**




కరీంనగర్ జిల్లా అలుగునూర్ చౌరస్తా వద్ద మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం రహదారులను జలమయం చేసింది. వర్షపు ఉధృతితో వరదనీరు అలుగునూర్ ఫార్మసీ సహా పలు వ్యాపార స్థావరాల్లోకి చేరి నష్టం కలిగించింది. ప్రధాన రహదారిపై నీరు మునిగిపోవడంతో వాహనాల రాకపోకలు దాదాపు స్థగించిపోయాయి. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక మున్సిపల్ సిబ్బంది నీటిని తొలగించే చర్యలు చేపట్టినప్పటికీ, వర్షం ఆగకపోవడంతో సమస్య కొనసాగుతోంది.

# జిల్లా కేంద్రంలో నీ మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ మీట్...

**జన సముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం..... ఆగస్టు 13**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బి ఆర్ ఎస్ నేత ప్రవీణ్ కుమార్ మాట్లాడిన మాటలు ఖండిస్తున్నాం. ప్రవీణకుమార్ గురుకుల సెక్రటరీ గా పని చేసినప్పుడు విద్యార్థుల కష్టాలు పట్టించుకోలే.. అప్పుడు కేసీఆర్ పై,మంత్రుల పై కూడా ఆరోపణలు చేసిన వీడియోలు బయటపెడతాము.. జీ ఓ 17 గురించి సారాంశం తెలవకుండానే మాట్లాడుతున్నారు. రాష్ట్రం లో నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచి అమలు చేయడం జరిగింది... పచ్చ కామెర్లు ఉన్నవారికే ఊరంతా పచ్చగానే కనిపిస్తుంది.. నా శాఖల లో ఎలాంటి అవినీతి జరగలేదు.. గత ప్రభుత్వం లో దోచుకుని ఇప్పుడు గురుకులాల మీద ముఖ్యమంత్రి మీద మాట్లాడుతున్నారు.. మీ



అవినీతిపై సమాధానం చెప్పాలి.డైట్ ఛార్జీలు 200 శాతం పెంచిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే.. 600 కోట్లు అవినీతి అవాస్తవం... అన్న వ్యక్తి ఎక్కడ జరిగిందొ చెప్పాలి.. ఫుడ్ పాయిజన్ గత ప్రభుత్వం లో జరగలేదా..ఎందుకు జరుగుతుందో మేము అధ్యయనం చేస్తున్నాము.. వంట పాత్రల వలననే జరుగుతుందని వంట పాత్రలు స్టీలు పాత్రలు గా మార్చాము.. మీ ప్రభుత్వం లో ఎప్పుడైనా ముఖ్యమంత్రి హాస్టల్ పిల్లల్తో కలిసి భోజనం చేశారా.. మా ప్రభుత్వం లో చేస్తున్నాము... మీ ప్రభుత్వ హయాంలోని ఎస్ సి ,ఎస్ టి హాస్టల్ రెంట్ పెండింగ్ బిల్లులు మేము ఇస్తున్నాము ఇప్పుడు... 10 ఏళ్ల నుండి ఎస్సీ ,ఎస్టీ గురుకులాలు కు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు అడగలేదు తేలేదు.. 250 కోట్ల రూపాయలు మొన్న నేను అడిగాను కేంద్ర మంత్రిని కలిసినప్పుడు... ఏనాడైనా గత ప్రభుత్వ హయం లో ముఖ్యమంత్రి నీ కలిసి నిధులు అడిగిన దాఖలాలు ఉన్నాయా... మాది ప్రజల ప్రభుత్వం,సంక్షేమ ప్రభుత్వం.... ఫామ్ హౌస్ లో నీ దొర ఆదేశాల ప్రకారమే మాట్లాడారు... ప్రవీణ్కుమార్ తొత్తులైన కాంట్రాక్టర్లు మాత్రమే మాట్లాడుతున్నారు.. ఎక్కడ పొరపాటు జరిగినా నేను పూర్తి బాధ్యత వహిస్తాను...

# మాజీ కేంద్రమంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారి జన్మదిన వేడుకలు మధిర లో ఘనంగా నిర్వహించిన జవ్వాజి ఆనందరావు

**జన సముద్రం న్యూస్ మధిర:**




ఖమ్మం జిల్లా ఆడబిడ్డ ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుక చౌదరి గారి జన్మదిన వేడుకలు మధిరలో జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో ముందుగా మధిర రేణుక చౌదరి గారి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మరియు ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో కేక్ కటింగ్ లు నిర్వహించి స్వీట్స్ ఫ్రూట్స్ పంపిణీ చేసి అనంతరం ఆశ్రమాలలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జవ్వాజి ఆనందరావు మాట్లాడుతూ రేణుకా చౌదరి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ రేణుకా చౌదరి సహాయ సహకారాలు మీకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకటరవి మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, బాధా సత్యనారాయణ రెడ్డి, జల్లేపల్లి ప్రసాద్,నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యా వేత్త బండిరాజుల శంకర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.14) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

భారతీయ జనతా పార్టీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ యాత్రలో భాగంగా భువనగిరి పట్టణ కన్వీనర్ కట్కామోజు కిరణ్ అధ్యక్షతన వినాయక చౌరస్తా నుండి బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయవాది శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మెన్ బండిరాజుల శంకర్ మాట్లాడుతూ దేశ విభజన గాయాల స్మృతి దినం ఆనాడు దేశ విభజన ఎవరెవరు సహకరించారు.వారి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని,విద్యార్థులు యువకులు,దేశభక్తులుగా భక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని,ప్రతి ఒక్క భారతీయుడు భారత దేశంపై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు.ఈ దేశంలో ఉంటూ పరదేశం పాట



పడే కుక్కలను తరిమికొట్టే రోజులు అతి త్వరలోనే వస్తాయి.అలాంటి దేశద్రోహులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ప్రజలందరూ దేశ భక్తులుగా మారాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి జి పిలుపుమేరకు ప్రతి ఒక్క భారతీయుడు ఈ నేల 15 వ తేదీన మన మన ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్,జిల్లా కోకన్వీనర్ దయ్యాల కుమారస్వామి,పట్టణ కో కన్వీనర్



కనుకుంట్ల రమేష్,బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి,పొత్తంశెట్టి రవీందర్,దాసరి మల్లేశం,పడమటి జగన్మోహన్ రెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్ రావు,నర్ల నర్సింగ్ రావు,జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,రచ్చ శ్రీనివాస్, పన్నల చంద్రశేఖర్,కందారి అచ్చయ్య, వైజయంతి, డిఎల్ఎన్ గౌడ్,పుల్ల శివ,కోళ్ల బిక్షపతి, తంగళ్ళపల్లి గిరిధరాచారి, మేకల పాండు, మంగు నరసింహారావు,సురేష్ రెడ్డి, సాధనేని ఉపేందర్,రాళ్లబండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్,తేల్జిరి శివలింగం యాదవ్, యాట వెంకటేష్, తుమ్మల నగేష్, సంతోష్, నవీన్, మణికంఠ, సుధాకర్, నెమలి నందు, సిద్ధులు, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 13 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం.**



భద్రాచలం నియోజకవర్గం, వాజేడు మండలం ఆశ్రమ పాఠశాల నందు ఏర్పాటు చేసిన చదువుల తల్లిశ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు . ఆశ్రమ బాలుర పాఠశాల నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగలని మనసారా కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మండల అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే వెంకట్రావు సరస్వతి మాత విగ్రహానికి పూలమాల సమర్పించారు.

# జగిత్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ మంత్రులు...

**జగిత్యాల్ నియోజకవర్గం జనసముద్రం ఆగస్టు 13**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపెల్లి చౌరస్తా వద్ద శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గారి విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది ఇట్టి కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుద్దిల శ్రీధర్ బాబు గారు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ గారు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారు మాజీ ఎంపీ శ్రీ మధు యాస్కి గౌడ్ మాజీమంత్రి రాజేశం గౌడ్ గారు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ గారు %ఎశ్రీఖ% మెడిపెల్లి సత్యం గారు స్థానిక



మ్ ల్ ఏ సంజయ్ కుమార్ గారు రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్ గారు ప్రధాన కార్యదర్శి బొంగొని భూమా గౌడ్ గారు ఉపాధ్యక్షుడు కొత్తకొండ లింగం గౌడ్ గారు కార్యదర్శి తిరుపతి గౌడ్ కార్యదర్శి బత్తిని వెంకన్న గౌడ్ గారు సర్పంచులు క్టైరి ముత్తన్న గౌడ్ బత్తిని రాజేశం గౌడ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్ దిండిగాల రామస్వామి గౌడ్ మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ దాదాపుగా 250 మంది గౌడ నాయకులు సభ్యులు ఇట్టి ఆవిష్కరణకు హాజరు కావడం జరిగింది

# బెల్లపు వారి నూతన గృహ ప్రవేశ వేడుకలో ప్రముఖుల సందడి

- **శుభాకాంక్షలు తెలిపిన ఆర్బీఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర రెడ్డి సంఘం కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (ఆగస్టు 14)**



పెద్దేముల్ మండల కేంద్రం లోని నాగులపల్లి



గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బెల్లపు యాదవ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పారిశ్రామికవేత్త ఆర్బీఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కన్వీనర్,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్‌రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ సంస్థల లూటీ నుండి దేశాన్ని,వ్యవసాయ రంగాన్ని,కార్మిక చట్టాలను కాపాడుకుందాం

● సిఐటియు, రైతు ,వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.14)
జనసముద్రం న్యూస్ భువనగిరి:–



నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోసుకుతింటే నేడు మన ఇండియాలోని కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను దోసుకతింటున్నాయని,ఈ దోపిడికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని,కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరు మల్లేశం,తెలంగాణ రైస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.మోడీ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పోరేటును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అమెరికా టారిఫ్ లతో బెదిరించి మన వ్యవసాయ రంగంన్ని నాశనం చేయడం కోసం సిద్ధమయ్యారని విమర్శించారు.నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ నేడు అమెరికా టారిఫ్ ల లక్ష్యం ఒక్కటే మన సంపద, మన వనరులను దోసుకోవటం, ఆక్రమించుకోవటమే అని అన్నారు.మన దేశ కార్పొరేట్లు,కంపెనీలు మన సంపదను మోడీ ప్రభుత్వం అండతో కొల్లగొడుతున్నవని విమర్శించారు. ఇప్పుడు వారి కండ్లు వ్యవసాయం మీద పడ్డవని ఆగ్రో బిజినెస్ పేరుతో భూములు,వ్యవసాయ ఉత్పత్తులను, మైనింగ్ లను, ప్రాజెక్టులను,అడవులను,చివరికి మనం పీల్చే గాలిని కూడా స్వాదినం చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.మన వ్యవసాయం అంటే 70 లక్షల కోట్ల రూపాయల జిడిపి అని అన్నారు.మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు ఈ ఉత్పత్తిని ఆక్రమించు కోవటానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.ట్రంప్ మన వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయకుండా వారి దేశ ఉత్పత్తులను మనకు ఎగుమతి చేయడానికి టారిఫ్ లతో బెదిరిస్తున్నారని అన్నారు.మన విశ్వగురుకు అమెరికను ఖండించే ధైర్యం లేదని అన్నారు.ఎందుకు అంటే మోడీ మానస పుత్రులైన అదానీ,అంబానీ లాంటి వాళ్ళ అంతర్జాతీయ దోపిడీకి వేగబాకలంటే ట్రంప్ అండ ఉండాలని చూస్తున్నారని అన్నారు. అమెరికా ఉత్పత్తులు వస్తే మన దేశ వ్యవసాయం సర్వం నాశనం అవుతుందని, రైతులతో పాటు మొత్తం గ్రామీణ ప్రజల జీవితాలు చిందర వందర అవుతాయని ఆవేదన వెలిబుచ్చారు. భూములు, ఆహార భద్రత, వనరులు, అడవులు,ఉత్పత్తులు చివరికి రాజ్యాంగ స్ఫూర్తి కూడా కంపెనీల చేతుల్లోకి వెళ్తాయని అన్నారు.నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీని నేటి మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు పోషిస్తున్నయని అన్నారు.ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించామని నేడు అదే స్ఫూర్తితో మన కార్పొరేట్ సంస్థల దోపిడిని,అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఓడించి దేశాన్ని కాపాడు కోవాలని, గ్రామలను, ప్రజలను రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్,ఐద్వా భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి, ప్రజాసంఘాల నాయకులు యండి.బాబు,వూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, రవి,పొట్ట సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ కొరకు స్థలం పరిశీలన చేస్తున్న కార్పొరేటర్ నర్నే శ్రీనివాసరావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 14



కూకట్పల్లి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 3 కాలనీ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలం పరిశీలింపు నిమిత్తం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, ఎంఎల్ఏ సహకారంతో ఓపెన్ జిమ్ శాంక్షన్ అయిన సందర్భంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, కాలనీ అసోసియేషన్, కాలనీ వాసులతో కలసి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే స్థలం పరిశీలించి పనులను వెంటనే మొదలుపెట్టేలా చూడాలని చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రహిల్స్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 14




కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీ లో డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల కు సంబంధించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఇంద్రహిల్స్ కాలనీ లో బుధవారం నాడు పాదయాత్ర చేసి సమస్యలను జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్, జలమండలి మరియు హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ లైన్ తరుచుగా పొంగి ఓవర్ ఫ్లో అవ్వడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని, మ్యాన్ హెల్స్ లో మట్టి పుడుకుపోయి సమస్య ఏర్పడుతుందని మ్యాన్ హెల్స్ లోపల ప్లాస్టింగ్ చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా కాలనీ లో కొంతమేర పెండింగ్ ఉన్న సీసీ రోడ్లను కూడా త్వరలో నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఇప్పటికే ఇంద్రహిల్స్ కాలనీ లో డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించి అభివృద్ధి చేశామని, కొంతమేర మిగిలిఉన్న పెండింగ్ వర్క్స్ కూడా పూర్తిచేసి ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్ నాయక్, రామారావు, నాగేందర్, కిషోర్, రమేష్, విఠల్, విజయ్, శ్రీశైలం, రాకేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ, హైడ్రా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి

● కాంగ్రెస్ సీనియర్ నేత బెజ్జారపు శ్రీనివాస్

కోరుట్ల నియోజకవర్గం, (ఆగస్టు13)
(జనసముద్రం న్యూస్ )



మెట్ పల్లి: రాహుల్ గాంధీ ప్రదర్శించిన “ఓటు చోరీ”పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ దేశ ప్రజాస్వామ్యానికి ఒక గంభీర హెచ్చరిక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మొన్న ప్రజాసమక్షం చేసిన ప్రజెంటేషన్‌లో, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఓటు మోసాలు, నకిలీ ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వివరణాత్మక సాక్ష్యాలు ఉన్నాయని బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. “ఇది కేవలం ఒక రాజకీయ ఆరోపణ కాదు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన నేరానికి సంబంధించిన సాక్ష్యం” అని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కోల్పోతే ప్రజాస్వామ్యం కూలిపోతుందని హెచ్చరిస్తూ, సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్‌లు కలసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పౌర సమాజం, మీడియా కలిసి పని చేయాలని శ్రీనివాస్ కోరారు.

# శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మనోహరన్న

జనసముద్రం న్యూస్ ప్రతినిధి బషీరాబాద్ (ఆగస్టు 14)



ఈ నేల 17 వ తేది నుండి 19 వ తేది వరకు బషీరాబాద్ మండలం ఇస్మాయిల్ పూర్, నీళ్లపల్లి,జలాల్పూర్,శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ను సహచర ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు గ్రామ నాయకులతో కలిసి ఆవిష్కరించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

# నోరిక్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.14)
జనసముద్రం న్యూస్




యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా నోరిక్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా అనంతరం షాపు యజమానులు సాయిరాం,భరత్,మహేష్ శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు జర్నలిస్టులు సత్యం నరేష్,మహేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట మోసం. నిందితుల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

జన సముద్రం న్యూస్ ఆగస్టు 14 నల్గొండ జిల్లా




ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులకు మోసం చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి తెలిపారు. విశాఖపట్నం కు చెందిన. జగదీష్.మహేష్.సురేష్.లను అరెస్టు చేసి నకిరేకల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదురుగా హాజరుపరచగా వారికి రిమాండ్ విధించారు దీంతో వారిని నల్గొండ జైలుకి తరలించినట్లు సిఐ చెప్పారు.

# డి సి ఈ బి పరీక్ష ఫీజు తగ్గించాలని డిఈఓ కి వినతిపత్రం అందజేసిన బి స్మాట్ నేతలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.14)
జనసముద్రం న్యూస్
భువనగిరి:–



డి సి ఈ బి పరీక్ష ఫీజు తగ్గించాలని బి స్మాట్ నేతల ఆధ్వర్యంలో బుధవారం రోజున డిఈఓ కార్యాలయంలో ఏడి ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బి స్మాట్ )రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలందర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాతో పోల్చినప్పుడు మన యాదాద్రి భువనగిరి జిల్లాలో డి సి ఈ బి కి ఫీజు ఎక్కువగా ఉందని,ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లాని ఏ డి ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బి స్మాట్ అధ్యక్షులు మిరియాల దుర్గ ప్రసాద్,కార్యదర్శి చిట్టి బాబు,కోశాధికారి ప్రభాకర్ రెడ్డి,రవీందర్,ప్రేమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడు పోచమ్మ తల్లి

● పెద్ద పాపయ్య పల్లె, మల్లారెడ్డి పల్లె గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు

జనసముద్రం న్యూస్
కరీంనగర్ జిల్లా ఆగస్టు 13





పిల్లాపాపలను పాడిపంటలను చల్లగా చూడు పోచమ్మ తల్లి అంటూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. హుజురాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లె, వీణవంక మండలం మల్లారెడ్డి పల్లె గ్రామంలో మట్టి పాత్రలో నైవేద్యాన్ని వండుకొని నెత్తిన బోనాలు, సంకన పిల్లలతో ఊరేగింపుతో పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో గల పోచమ్మ దేవతకు బోనాలు చెల్లించి, గ్రామంలోని ప్రజలందరూ పాడి ,పంటలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించినారు. యువతి, యువకులు, శివసత్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్,సిపి

- ముంపు నివారణ చర్యలపై సమీక్ష

**జనసముద్రం న్యూస్, కరీంనగర్, ఆగస్టు13**

నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం సందర్శించారు. భారీ వర్షం కురిసినప్పుడు ముంపుకు గురవుతున్న జగిత్యాల రోడ్డు, వన్ టౌన్ ఏరియా, నగరంలో ప్రధాన నాలాలు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు. వరద నీరు త్వరగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముంపు సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలో



తరచుగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణం, నాలాల ఎత్తు పెంచడం, అసంపూర్తిగా ఉన్న కల్వర్టులను నిర్మించడం లాంటి పనులు చేపట్టాలన్నారు. వరద నీరు త్వరితగతిన వెళ్లేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని,అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల రోడ్డులో ప్రధాన నాలా నిర్మాణాన్ని ప్రారంభించాలని, వన్ టౌన్ వద్దగల నాలా పునర్నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాన నాలాలో ఉన్న పూడికను తొలగించాలని ఆదేశించారు.

### కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శన.....

స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి సందర్శించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. పోలీస్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కంట్రోల్ రూమ్ పర్యవేక్షించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు తెలియజేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# ప్రతి ఒక ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేదం - ఎంపీ ఈటల రాజేందర్

- ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.14) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ రూరల్ మండల్లో బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కొరేముల నుంచి నారపల్లి తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటెల రాజేందర్ మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు






సుదర్శన్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో ప్రతి ఒక్కరూ మన ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగరేద్దాం మన దేశభక్తిని చాటి చెప్పే విధంగా ముందుకు వెళ్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ మున్సిపల్ అధ్యక్షులు రాజు గౌడ్,మహేష్,గిరి,సురేష్ నాయక్,మహిపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,స్థానిక నాయకులు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, ఆగస్టు 13**

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.



కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లైంగిక వేధింపులకు గురైన మహిళలను పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో ఉంచేందుకు రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్ కేంద్రాలు జిల్లాల్లో భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తున్నాయని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీలత భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పాలగోరీల గూడెంకు సంబంధించిన ఆదివాసీల సమస్యలను వెంటనే తీర్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**జన సముద్రం ప్రతినిధి జన్నారం మండలం**

ఆగస్టు 13 బుధవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అంబేద్కర్ స్టార్చ్ వద్ద కవ్వాల గ్రామానికి సమీపంలో గల పాలగోరి గూడెం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలనీ పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం వివరించారు పాలగోరి గూడెం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే కు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది



కవ్వాల్ అభయారణ్యంలోని పాలగోరి గూడెం ఆదివాసి ప్రజలకు 112 సర్వే నెంబర్ లో హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు వారి గుడిసెలను అక్రమంగా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ తొలగించారు కాబట్టి ఆ గ్రామ ఆదివాసి ప్రజలకు రెవెన్యూ అధికారులు హద్దులు గీసి పక్క ఇల్లు నిర్మించి వారికిశాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే చొరవ చూపించాలని కోరారు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారు అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ మాట్లాడుతూ త్వరలో దీని పై అధికారులతో మాట్లాడి పాలగోరీల గూడానికి సంబంధించిన ఆదివాసీల కాలనీ నిర్మాణానికై చర్చించి వారికి ఉన్న సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో పి డి ఎస్ యు జన్నారం మండల నాయకులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రముల ఆవిష్కరణ ఆహ్వానం.

- ఆవిష్కరించిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ 14 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశు పతినాథ్ దేవాలయంలో త్రైత సిద్ధాంతం,ఇందు జ్ఞాన వేదిక, ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరపున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు వేడుకల గురించి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల



కరపత్రములను బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి శ్రీ కృష్ణ జన్మాష్టమి కరపత్రాలు ఆవిష్కరించారు .దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజుల వేడుకలుగా ఉండేవని కాలక్రమమున తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా,పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొంద వలసిందిగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి మండలం శాఖ అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కమిటీ సభ్యులు శివనారాయ సింగ్, వెంకట్, సాకేత్, కీర్తన్,రాణి, రేవతి, కల్పన,స్రవంతి, తనుష,దివిజ, క్షేత్రజ్ఞ, రిషి,మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాలయం లో “సెల్ఫ్ రిలాయింట్ ఇండియా”అంశం పై వ్యాసరచన పోటీ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 కరీంనగర్ జిల్లా గంగాధ**

టాటా గ్రూప్స్ ఆఫ్ కంపెనీ నిర్వహించిన వ్యాసరచన పోటీ గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయం లో టాటా గ్రూప్స్ ఆఫ్ కంపెనీ వారు సెల్ఫ్ రిలాయింట్ ఇండియా అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు ఈ పోటీలో సుమారు100 మంది విద్యార్థులు పాల్గొన్నారు .వారిలో సీనియర్ విభాగంలో జాశ్విని,మెగవర్శిణి,హర్షవర్ధన్ మరియు జూనియర్



విభాగంలో వరుధిని,సాయిదీక్షిత్,అంజువర్ధన్ విజేతలుగ నిలిచారు విజేతలకు టాటా కంపెనీ వారు గోల్డ్,సిల్వర్,బ్రాంజ్ మెడల్స్ మరియు సర్టిఫికేట్ వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ లక్షారెడ్డి గారి చేతుల మీదిగా అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని ,విద్యార్థులు,పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రాల పేరుతో డబ్బు దండు కుంటున్న స్వామీజీలు......

- మాయమాటలు చెప్పి నిండ్ల ముంచుతున్న స్వామీజీలు...
- ప్రత్యేక పూజల పేరిట లక్షల్లో దండుకుంటున్న స్వామీజీలు.....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లి కాటేపల్లి రామన్నపేట మల్కాపురం భువనగిరి పట్టణం స్వామీజీలు అమాయకులకు మాయమాటలు చెప్పి లేని సమస్యలు సృష్టించి నరదృష్టి తీస్తామంటూ శిగాలుఊగుకుంటూ టోకెన్



పద్ధతిలో పూజ సామాగ్రి పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క స్వామీజీ ఆదివారం మంగళవారం శుక్రవారం, వారాలలో చూస్తూ నీ సమస్య తీరాలంటే వరుసగా ఐదు వారాల నుండి పది వారాలు వరకు తమ వద్దకు రప్పించుకొని వేలరూపాయల దండుకుంటున్నారు గతంలో పోలీసులు అరెస్టు చేసిన మారని తీరు స్వామీజీల ఇంటిదగ్గర వందల సంఖ్యలో వాహనాలు పార్కింగ్ చూస్తేనే అర్థమవుతుంది. ఈ తంతు అందరికీ తెలిసిన విషయమే అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది భక్తులతో కుండీల్లో వెండి బంగారం సమర్పిస్తే మంచి జరుగుతుందని మాయమాటలు చెప్పి బురిడీ కొట్టిస్తున్నారు. చదువు రాని వాళ్ళు చదువు వచ్చిన వాళ్ళు ఈ మోసనికి బలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మనసున్న మా మహారాజు మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 13**

13%-08-%2025, బుధవారం రోజున మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ కు చెందిన ధనరాజ్ కూతురికి ప్రమాదవశాత్తు తలకు దెబ్బలు తాకడం వలన నిమ్స్ లో అడ్మిట్ కావడం తో చికిత్స నిమిత్తం 2,50,000/%-%రూపాయల ఎల్ ఓ సి నీ బాధిత కుటుంబానికి అన్న ఇవ్వడం జరిగింది. ఇదే సమస్యతో బాధపడుతు మొదటిసారి అడ్మిట్ అయినప్పుడు కూడా 2,50,000/%-%ఎల్ ఓ సి ని ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా బాధిత



కుటుంబం అన్న సేవా సహకార్యాన్ని చెప్పుతూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే నరసింహ చారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అన్నకి ధన్యవాదాలు చెబుతూ కాలనీ లో ఉన్న ఏలాంటి సమస్యలైనా 138 డివిజన్ ప్రెసిడెంట్ వినోద్ యాదవ్ తో, సీనియర్ నాయకులు వెంకన్న తో చెప్పడం వారు మీ దృష్టికి తీసుకురావడం మరియు పనులు కావడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యను, రోడ్డు సమస్యలు వివరిస్తూ అన్న కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 కరీంనగర్ జిల్లా గంగాధర**

నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు గంగాధర మండలంలోని మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్ ఐ బీ. వంశీ కృష్ణ గారు హాజరై, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక హానికర ప్రభావాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన సమస్య అని, ప్రతి ఒక్కరూ ఈ విషయంలో



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని, మాదక ద్రవ్యాలను తాకరాదు, వాటి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు

# పరాయి దేశం పాట పాడే కుక్కలను తరిమికొట్టే రోజులు అతి త్వరలో వస్తాయి - బండిరాజుల శంకర్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారతీయ జనతా పార్టీ భువనగిరి శాఖ ఆధ్వర్య లో హర్ ఘర్ తిరంగ యాత్ర లో భాగంగా భువనగిరి పట్టణ కన్వీనర్ కట్కామోజు కిరణ్ అధ్యక్షతన వినాయక చౌరస్తా నుండి బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయవాది శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మెన్ శ్రీ బండిరాజుల శంకర్ గారు మాట్లాడుతూ దేశ విభజన గాయాల స్మృతి దినం ఆనాడు దేశ విభజన ఎవరెవరు సహకరించారు వారి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థులు యువకులు, దేశభక్తులుగా భక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారత దేశం పై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు , ఈ దేశంలో ఉంటూ పరదేశం పాట పడే కుక్కలను తరిమికొట్టే రోజులు అతి త్వరలోనే వస్తాయి అలాంటి దేశద్రోహులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని ప్రజలందరూ దేశ





భక్తులుగా మారాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోది జి పిలుపుమేరకు ప్రతి ఒక్క భారతీయుడు ఈ నేల 15 వ తేదీ న మన మన ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్, జిల్లా కోకన్వీనర్ దయ్యాల కుమారస్వామి , పట్టణ కో కన్వీనర్ కనుకుంట్ల రమేష్ బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, పొత్తంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్ రావు, నర్ల నర్సింగ్ రావు, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, పన్నల చంద్రశేఖర్, కందారి అచ్చయ్య, వైజయంతి, డిఎల్ఎన్ గౌడ్, పుల్ల శివ, కోళ్ల బిక్షపతి, తంగళ్ళపల్లి గిరిధరాచారి, మేకల పాండు, మంగు నరసింహారావు, సురేష్ రెడ్డి, సాధనేని ఉపేందర్, రాళ్ల బండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, తేల్జిరి శివలింగం యాదవ్, యాట వెంకటేష్, తుమ్మల నగేష్, సంతోష్, నవీన్ , మణికంఠ, సుధాకర్, నెమలి నందు, సిద్ధులు, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయకు దరఖాస్తు గడువు మరో మారు పొడిగింపు

**జన సముద్రం న్యూస్ 13 ఆగస్టు మండలం బిజీనపల్లి**
వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సౌలభ్యం కొరకు పరిపాలనా కారణాల రీత్యా ఆగస్టు 27వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి .భాస్కర్ కుమార్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం,ఫోటోతో దరఖాస్తును ఆన్లైన్లో సమర్పించవచ్చు.

# శ్రీ సాయిరాం ఎంటర్ప్రైజెస్ స్టీల్ సిమెంట్ షాప్ ప్రారంభోత్సవం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.14) జనసముద్రం న్యూస్**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో "శ్రీ సాయిరాం ఎంటర్ప్రైజెస్ స్టీల్ మరియు సిమెంట్ షాప్ ప్రారంభోత్సవంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్.వారితోపాటు బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్ గారు, రాసాల వెంకటేష్ యాదవ్,కుర్రి శివ శంకర్,రసాల కుమార్ యాదవ్,హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.14) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ వాస్తవ్యులు కీర్తీ శేషులు పొద్దుటూరి వెంకటేశ్వర్లు- మంగ దంపతుల కుమార్తె మానస - భానుప్రసాద్ ల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీబీనగర్ మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.భువనగిరి మండలం అనంతరం గ్రామ వాస్తవ్యులు ఒంగేటి బాల్ రెడ్డి - జ్యోతి దంపతుల కుమారుడు హేమంత్ రెడ్డి - అభినయ రెడ్డిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి



దంపతులు.బీబీనగర్ వాస్తవ్యులు సోమ బాల్ రెడ్డి తమ్ముడు శ్రీనివాసరెడ్డి - నాగలక్ష్మి ల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.రుద్రవెల్లి గ్రామ వాస్తవ్యులు మన్నె లలిత - రాజేందర్ దంపతుల కుమారుడు పవన్ - కళ్యాణ్ జాహ్నవిల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.రుద్రవెల్లి గ్రామ వాస్తవ్యులు జంగా పద్మ - ఐలయ్య యాదవ్ దంపతుల కూతురు రమ్య - బాల నరసింహ యాదవ్ ల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి బీబీనగర్ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ వేడుకలో మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,మాజీ వార్డు సభ్యులు రొడ్డ శ్రీనివాస్,నాయకులు మంగ అశోక్,ఎండి హాజీ,కాసుల రఘునందన్ గౌడ్,లోకదాసు ఉప్పలయ్య, తుమ్మల నరసింహారెడ్డి,ఎండి మస్తాన్, నకిర్త హరీష్ ముదిరాజ్,కాసుల అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ పులుల అభయ అరణ్యం లో భారీ వాహనాలు రాకపోకలు ప్రారంభం

- **జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం ఆగస్టు 14**



కవ్వాల టైగర్ రిజర్వులో భారీ వాహనాల రాకపోకలను బుధవారం రోజున ఖానాపురం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని తపాల్ పూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భారీ లారీకి పచ్చ జెండా ఊపి, ?.150 తీసుకొని రసీదు ఇచ్చి, ప్రారంభించిన 16 టైర్ల లారీలోనే అక్కడి నుంచి జన్నారం వరకు కూర్చొని ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అనుమతులు వచ్చినందున భారీ వాహనాలను మోటారు వాహన చట్టానికి లోబడి నడుపాలన్నారు.భారీ లారీలు ప్రతిరోజు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటలకు మాత్రమే నడపాలని,వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం నిబంధనలకు లోబడి తక్కువ స్పీడ్ తో వాహనాలను నడిపించాలని ఆయన చెప్పారు. అటవీ మార్గంలో భారీ లారీలు నడుస్తున్నందున వన్యప్రాణులకు హాని కలిగించకూడదని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీఎఫ్ఓ శివ్ఆశిష్ సింగ్, తాళ్లపెట్ రేంజ్ ఆఫీసర్ వి.సుష్మారావు, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.

- **శ్రీ పశుపతినాథ్ దేవస్థానం(శివాలయంలో) వేడుకలు.**

**జనసముద్రం న్యూస్ 14 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.**
త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎల్కతుర్తి మండలం లోని వల్లభాపూర్ గ్రామం లో శివాలయం వద్ద ఆగస్టు 16 నుండి వేడుకలు జరుగును 17 వ తేదీ జరుగు ఊరేగింపు కు సంబంధించిన ఆహ్వాన పత్రికల ను ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంతాజి, ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్



యాదవ్,కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ అనిత దేవి, సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్,పోస్ట్ ఆఫీస్ బిపిఎం,ది విశాల సహకార సంఘం చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్, సొసైటీ సింగిల్ విండో మాజీ చైర్మన్ మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు వీరందరు విడి విడిగా ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంతం వారందరూ కలసి ముఖ్య అతిథులుగా విచ్చేయమని త్రైత సిద్ధాంత గ్రంథం పత్రికలు ఇచ్చి ఆహ్వానం పలకడం జరిగింది.తప్పక వస్తామని సంతోషంగా అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కమిటీ సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకటేష్, రాకేష్, కీర్తన్, సాకేత్, రేవతి కల్పన రాణి స్రవంతి తనుషా దివిజ క్షేత్రజ్ఞ మోక్షజ్ఞ ఋషి, భవిజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రముల ఆవిష్కరణ ఆహ్వానం.

- **ఆవిష్కరించిన బిఆర్ఎస్ మాజీ హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ బాబు**

**జనసముద్రం న్యూస్ 14 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామం శ్రీ పశు పతినాథ్ దేవాలయంలో త్రైత సిద్ధాంతం,ఇందు జ్ఞాన వేదిక, ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరపున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు వేడుకల గురించి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రములను బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు శ్రీ కృష్ణ జన్మాష్టమి కరపత్రాలు ఆవిష్కరించారు.దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజుల వేడుకలుగా ఉండేవని కాలక్రమమున తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి



జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా,పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొంద వలసిందిగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి మండలం శాఖ అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కమిటీ సభ్యులు శివనారాయ సింగ్, వెంకట్, సాకేత్, కీర్తన్,రాణి, రేవతి, కల్పన,స్రవంతి, తనుష,దివిజ, క్షేత్రజ్ఞ, రిషి,మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న విగ్రహం ఆవిష్కరణ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వర్యులు పొన్న ప్రభాకర్ గాడ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహావిష్కరణ ఏర్పాటు చేయడం అభినందించ విషయం జంక్షన్ చేయాలని సూచించారు సర్వాయి పాపన్న ఒక గీత కార్మికుడని కాకుండా ప్రతి తెలంగాణ బిడ్డకు ఆదర్శనీయుడు విప్లవ యోధుడు ఒక విధంగా విప్లవానికి నాంది పలికి ఆనాటి రాచరిక పాలన లోపట గోల్కొండ కోటపై జెండా ఎగరవేయడం వారి యొక్క కాంక్ష తన మదిలో మెదలడం కూడా తాడిత పీడిత వర్గాలకు కాకుండా సామాజికంగా వెనుకబడిన వర్గాల అందరికీ కూడా విప్లవ నాయకుడు సర్దార్ పాపన్న గౌడ్ గౌడ సామాజిక వర్గం అందరినీ నా కుటుంబ సభ్యులుగా బావిస్త గీత కార్మికుల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తా నాతో అయినదే చెప్తా కొందరిల ఏది పడితే అది హామీ ఇవ్వను గతంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గీత కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించినట్లు గీత కార్మికుల కూడా పింఛన్ సౌకర్యం కల్పించడంలో సఫలీకృతం చెందాను దున్నేవాడిదే భూమి గంగపుత్రులకు



చెరువులపై హక్కు గీత కార్మికులకు చెట్టుపై హక్కు ప్రవేశపెట్టింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికులకు పింఛన్ అందజేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్సైజ్ మంత్రిగా ఎమ్మెల్యేగా ఈత వనాలను ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఆ వనాలను కాపాడుకునే బాధ్యత మీపై ఉంది అని గౌడ సోదరులకు సూచించారు బీసీ కార్పొరేషన్ నుండి రుణం పొంది స్థల సేకరణ చేసే అవకాశం ఉంది అన్నారు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గీత కార్మికులకు అండగా నిలుస్తానని తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. మంత్రి వివేక్ వెంకటాస్వామి. మాజీ ఎంపీ మధుయాష్ గౌడ్. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఎమ్మెల్యే శ్రీనివాస్. మాజీ మంత్రి రాజేశం గౌడ్. మాజీ మంత్రి జీవన్ రెడ్డి. మాజీ గ్రంథాలయ చైర్మన్ జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తులా ఉమా. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావా వసంత్ సురేష్. మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భోగ శ్రావణి. కోరుట్ల కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కోరుట్ల గౌడ్ మండల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్. జిల్లా గౌడ్ సంఘం గౌడ్ రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# లింగపాలెం లో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ.

## అన్నదాతకు అండగా కూటమి పాలన అంటున్న: ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 13**

బిచింతలపూడి, ( సొంగ రోషన్ కుమార్ ఎమ్మెల్యే): 'అన్నదాతకుకూటమిప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో లింగపాలెం నుండి ధర్మాజీ గూడెం వరకు లో రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.సుమారు 200 ట్రాక్టర్లతో లింగపాలెం లోని హెడ్ క్వార్టర్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి ర్యాలీ ప్రారంభించారు చంద్రన్న పవన్ అన్న నరేంద్ర మోడీసుఖీభవ'అంటూట్రాక్టర్లర్యాలీపైహోరెత్తించారు



. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

**అనంతరంఎమ్మెల్యేసొంగారోషన్ కుమార్ మాట్లాడుతూ.**

'వైసీపీ పాలనలో రైతులు అడుగడునా దగా పడ్డారు. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడుధాన్యంకొనుగోలు సమయంలో 24గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు గ్రామ టిడిపి అధ్యక్షులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసినరైతులందరికీపేరుపేరునాఎమ్మెల్యేధన్యవాదాలు తెలిపారు

# దేవరకొండ లో పలు వార్డులలో పర్యటించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**- నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకుంటాం.**
**- పలు వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.**
**- అనంతరం పలు వార్డు ప్రాంతాల్లో శానిటేషన్, రోడ్ల స్థితిగతులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది**
**- అధైర్య పడొద్దు అండగా ఉంటా అన్ని వేళలో ప్రజలకు అందుబాటులో ఉంటా**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13**
**నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని 3వ వార్డులో కొండల్ రావు బంగ్లా నుండి రాయల్ ఫంక్షన్ హాల్ వరకు.టియు ఎఫ్ ఐడిసి. నిధుల నుండి మంజూరు అయిన50లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులో నందిని రెస్టారెంట్ ప్రక్కన డిండి రోడ్డు నుండి గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఇంటి వరకు.





టియు ఎఫ్ ఐడిసి.నిధుల నుండి మంజూరు అయిన 1.81కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

ప్రజల సంక్షేమం, దేవరకొండ పట్టణ పరిధిలోని కాలనీలఅభివృద్దేధ్యేయంగాపనిచేస్తున్నామనిఅన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు.

సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామన్న ఆయన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను అని అన్నారు.

దేవరకొండపట్టణంలోని11వ,12వ,13వ,14వ,15 వ,16వ,1వ,మరియు 2వ వార్డులలో పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు,వివిధ హోదాల్లో ఉన్ననాయకులు,మాజీజెడ్పీటీసీలు,మాజీఎంపీపీలు, యూత్కాంగ్రెస్నాయకులు,ఎన్ఎస్యూఐనాయకు లు,అధికారులుతదితరులుపాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

**జనసముద్రం న్యూస్**
**ఆగస్టు 13 నల్గొండ జిల్లా.దేవరకొండ**

అమెరికా సామ్రాజ్యవాద అడుగులకు మడుగులోత్తుతూ దేశ సార్వభౌమత్వాన్ని ట్రంప్ కు తాకట్టు పెట్టే విధంగా ప్రధానీ విధానాలు ఉన్నాయని,కేంద్రం ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్కోడ్లనుతీసుకొచ్చికార్మికహక్కులనుకాలరాస్తూ, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు ప్రజలకు ప్రజా పంపిణీ పథకాలను పాతరవేసే దిశలో అడుగులు వేస్తున్నందుకు నిరసనగా ఈనెల 13వ తేదీన దేశవ్యాప్త పిలుపులో భాగంగా దేవరకొండలోతెలంగాణరైతుసంఘం, ఏఐటీయూసీ, సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ట్రంప్, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ దగ్గర 167 జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచి పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయటం సిగ్గుచేటనిఅన్నారు.ఎన్నోపోరాటాలుచేసిసాధించుకున్న కార్మిక చట్టాలు సమూలంగా మార్చివేస్తూ నాలుగులేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడిదారులకు కార్పొరేటర్లకు అనుకూలంగా తీసుకొని రావడం







విచారకరమని అన్నారు.

దేశ సంపద సృష్టించే కార్మిక వర్గము నోట్లో మట్టి కొడుతూ ధనవంతుల కొమ్ముగాస్తున్న ప్రభుత్వం విధానాలు తిప్పి కొట్టాలని అన్నారు. నిత్యావసర సరుకులుధరలుఆకాశాన్నిఅంటుతుంటేనియంత్రించ డంచేతగాని ప్రభుత్వం అమెరికా భారత వస్తువులపై సుంకాలు పెంచుతున్న నిమ్మకు నేరెత్తినట్లు వివరిస్తుందని ఆరోపించారు.

అమెరికాసామ్రాజ్యవాదఅడుగులకుమడుగులోత్తుతూ దేశ సార్వభౌమత్వాన్ని ట్రంప్ కు తాకట్టు పెట్టే విధంగాప్రధానీవిధానాలుఉన్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేస్తూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పోరేటు నినాదంతో దేశవ్యాప్తంగా పోరాటాలను తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటాలునిర్వహించనున్నట్లువారుతెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే వాటిని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానంతీసుకొచ్చి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు రైతు కార్మిక వ్యతిరేక విధానాలు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,సిపిఐ పట్టణ కార్యదర్శివలమల్లఆంజనేయులు,సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు ఉజ్జిని అంజల్ రావు, నూనె వెంకటేశ్వర్లు,ఎండి మైనొద్దీన్,ఎలిమినేటి ఉస్సేన్, జక్క మాధవరెడ్డి,గంగలి పుల్లయ్య,కాటం గోవర్ధన్, గొడుగు శ్రీను, వంకేశ్వరం చక్రి, తోటపల్లి నాగేష్, ఎండిజామిల్,కుంభం రాములు,మావిళ్ల వెంకటయ్య, పాత్లావత్ గోపి,కందుకూరి శ్రీను, ఏషామోని మల్లేష్,సోమిడిశివ,పల్లెకృష్ణయ్య,జవహర్ తదితరులు పాల్గొన్నారు

# బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తున్న మోడీ

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13 సూర్యాపేట జిల్లా**
**హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవికుమార్**

ఎస్ కే యం జాతీయ కమిటీ పిలుపుమేరకు హుజూర్నగర్ ఇందిరా సెంటర్లో ఆగస్టు 13 క్విట్ ఇండియా డే సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయటం జరిగింది ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు పల్లె వెంకట్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు ఏఐ కేఎస్ జిల్లా అధ్యక్షులు పోటులక్ష్మయ్య మాట్లాడుతూ అమెరికా నుండి పాల ఉత్పత్తులు గోధుమలు సోయాలు దిగుమతి చేస్తుంటే మన రైతులు ఏం కావాలని ప్రశ్నించారు అమెరికా పాలు దిగుమతి చేసుకుంటే మనదేశంలో వ్యవసాయ రంగంతో పాటు పాల సేకరణ పై బతుకుతున్న చిన్న సన్నకారు రైతుల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయని వారన్నారు ట్రంపు దూకుడులో మన దేశం లో తయారు చేసే వస్తువులపై 50% సుంకాలు విధించటం వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవాలని చేస్తున్న ఒత్తిళ్లు దేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావము పడుతుందని హెచ్చరించినారు ట్రంపు వత్తిళ్లకు మోడీ తలవగ్గడం వల్ల మన దేశాన్ని ప్రమాదం పొంచి ఉన్నది రష్యా నుండి సమరు దిగుమతి చేసుకోవద్దని చెప్పడానికి ట్రంప్ ఎవరని ప్రశ్నించారు కార్పొరేట్లకు మేలు చేసే విధంగా 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తేవటం దుర్మార్గం అన్నారు 10 గంటల పని విధానాన్ని అధికారికంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం దారుణం అన్నారు ట్రంపు ముందు మోడీ బానిసగా మారారని దేశ ప్రజలను కూడా బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు మోడీ వెంటనే తన నిర్ణయాలను మానుకోకపోతే భారత ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎల్లవుల రమేష్ మండల రైతు సంఘం కార్యదర్శి కొనుగుపాటి వాస్తుదేవరావు సోమ గాని కృష్ణ ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి బ్రహ్మం సిఐటియు జిల్లా నాయకులు ఒట్టేసి సైదులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



నాయకులు వాసనబోయిన హుస్సేన్ ఏకేఏస్ మండల కార్యదర్శి పిన్నపురెడ్డి వెంకటరెడ్డి ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి ఫారెల్లి నాగయ్య టీడీఎస్యు జిల్లా కార్యదర్శి చందర్రావు చిన్నం వీరమల్లు తురక వీరయ్య ఎస్ బిక్షం బత్తిని ప్రసాద్ బత్తిని మల్లయ్య జక్కుల రమణ గంగా వెంకటి నాగేశ్వరరావు ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కొప్పోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది


# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కోనాల రామకృష్ణారెడ్డి

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్టు 13**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు కోనాల రామకృష్ణారెడ్డి తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

ప్రతిఒక్కవైఎస్ఆర్సిపి అభిమాని కోరుకునే క్షణం జగనన్న కలవడమే అని ఈ అవకాశం తనకు దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈ అవకాశం కల్పించిన అనపర్తి మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ



రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, జగన్ కలవడం చాలాఆనందంగాఉందనిజగన్తనతోఎంతో ఆప్యాయంగా పలకరించారని నేటి రాజకీయ పరిస్థితుల గురించి కూడా చర్చించారని తెలియజేశారు..

# వర్షాల నేపథ్యంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలి

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా

**కోరుట్ల నియోజకవర్గం,(ఆగస్టు13)(జనసముద్రం న్యూస్ ):మెట్పల్లి :**



ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. 4 రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్యవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# సీఎంఆర్ఎఫ్తో పేదల జీవితాల్లో వెలుగు





**- ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13,నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజకవర్గానికిచెందినవివిధ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మంజూరు అయిన 166 మంది లబ్ధిదారులకు రూ.57,46,500/-విలువైన. సి ఎం ఆర్ ఎఫ్.చెక్కులను స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రధానంగా వైద్య చికిత్స, ప్రమాదాల అత్యవసర కుటుంబఅవసరాలువంటికారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి ఈ సహాయం అందించబడుతుంది అని అన్నారు.సీఎం సహాయనిధి పథకం ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి దేవరకొండ పట్టణంలోని తన నివాసం వద్ద ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నాను అని అన్నారు.

సీఎం సహాయనిధి పథకం ప్రజల జీవితాల్లో నూతన ఆశను నింపుతోంది అని ఎమ్మెల్యే అన్నారు.

లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై ఎమ్మెల్యే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం పలు మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబరక్ చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల నిర్వహణ కోసం కమిటీ చైర్మన్ చిరంజీవి ఆర్థిక వితరణ

**-అప్పలేపల్లి గ్రామ సర్పంచ్,, రూ,1,500లు ఆర్థిక వితరణ.**
**-వితరణ దాతలకు పాఠశాల, ఉపాధ్యాయులు వర్షం అభినందనలు.**

**కుందుర్పి, ఆగస్టు 13:జనసముద్రం న్యూస్ :**

మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లి తండ్రుల కమిటీ ఛైర్మెన్, బోర్ వెల్, యాజమాని చిరంజీవి నిర్వహణ కోసం ఆర్థిక వితరణ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.

తద్వారా ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల యందు ఘనంగా నిర్వహణకై విద్యార్థులకు క్రీడాపోటీలునిర్వహించడం కోసం ప్రధానోపాధ్యాయుడు, బి, సి, తిమ్మప్పకు రూ,3,000లు రూపాయలు నగదును ను అందజేయడమైనది. ఆపాఠశాల చైర్మన్ చిరంజీవిని పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు హర్షించి అభినందించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్



హసీనా అతావుల్లా, విద్యార్థుల తినుబండారాలకోసం రూ,1,500రూపాయలును అందిస్తున్నందు కు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## ద్వితీయ విద్యాధికారిగా,,వి. జె. ఎస్. ప్రసాద్ ప్రధానోపాధ్యాయుడు బాలా రం ప్రభుత్వఉన్నత పాఠశాల.



జనసముద్రంన్యూస్,ఆగస్టు 13

కొయ్యూరు మండలం, బాలా రం ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. జె. ఎస్. ప్రసాద్ కొ య్యురు మండల, రెండొవ విద్యాధికారిగా నీయుమితులైనారు. బాధ్యత పెరిగింది. పాఠశాల చూస్తూ అదనపుబాధ్యతనిర్వహించడంజరుగుతుంది. ఈ విషయం తెలుసు కున్నా పాఠశాలసిబ్బంది ఆనందం వ్యక్తంచేశారు.గిరిజన ప్రాంతంలో వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యదించే విదంగా కృషిచేయాలని బాలారంనుండి మండలస్థాయి విద్యాధికారిగా నియమించబడిన విషయం తెలుసు కున్న పిల్లల తల్లీ తండ్రులు కూడసంతోషం వ్యక్త పరుస్తున్నారు. మండలానికి మంచి సేవా చేయాలని కోరుతున్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశం

జనసముద్రం న్యూస్ పోలవరం,జీలుగుమిల్లి ఆగస్టు 13

పోలవరం నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGS) అమలు పరిస్థితులు, పనుల పురోగతిపై సమీక్ష సమావేశం ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంబుట్రింకలపాడులో జరిగింది. ఈ సమావేశంలో డ్వామా ఏపీడీ, పంచాయతీరాజ్ డిఇ, ఏఈలతోపాటుసంబంధితవిభాగాధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు పథకం క్రింద జరుగుతున్న పనుల నాణ్యత, పనుల పూర్తి వేగం, కార్మికులకు సమయానికి కూలి చెల్లింపు వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించారు. పథకం ద్వారా ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి కల్పించేందుకు, అవసరమైన చోట కొత్త పనులు ప్రారంభించేందుకు, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు.
ఎమ్మెల్యే పథకం అమలులో పారదర్శకత పాటించాలని, గ్రామస్థాయిలో లబ్ధిదారుల సమస్యలు వెంటనే



పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, వర్షాకాలం కారణంగా నిలిచిపోయిన పనులను పరిస్థితులు అనుకూలంగా ఉన్న వెంటనే పునఃప్రారంభించాలని సూచించారు.
సమావేశంలో మండలాల వారీగా పనుల వివరాలు సమీక్షించబడి,పథకంసమర్థవంతంగాఅమలుచేయడానికి ప్రత్యేకకార్యాచరణ ప్రణాళిక రూపొందించ బడింది.

## కొయ్యలగూడెంలో ఘనంగా తిరంగా ర్యాలీ






జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల ఆగస్టు 13,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో జాతీయ భావాన్ని తెలిపే విధంగా కొయ్యలగూడెం లో మండల బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు స్థానిక ప్రకాశం డిగ్రీ కళాశాల నుండి ప్రధాన కూడలిలోని గణేష్ గుడి వరకు భారత్ మాతాకీ జై వందేమాతరం అనే నినాదాలతో జాతీయ జెండాలను చేతబట్టి సుమారు 300 మందితో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ మాట్లాడుతూ అమృత ఉత్సవాల్లో భాగంగా ప్రధాని పిలుపుతో దేశ ప్రజలంతా ఒక్కటే అందరిలో జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం తిరంగా ర్యాలీ భారతదేశం అంతటా బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో మండల,గ్రామస్థాయి నుండి నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు అదేవిధంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండా అనే నినాదంతో( హర్గర్ తిరంగా) ఆ కుటుంబ సభ్యులతొ కలిసి జెండాను ఎగురవేసి దేశభక్తిని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ ఆర్ ఆర్ పి సుభద్రాదేవి ఏలూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వీరవరపు నివాస్, ఏలూరు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చిటికెన రమేష్ ఏలూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చిరువూరు శ్రీను, ఆరేటి ఏసు బిజెపి మండల అధ్యక్షుడు గోలిసేట్టి వాసు, బొమ్మ బాబు, ముల్లపూడి చిట్టి, బాలం నరేష్ తవ్వ గోపాల్, కొర్లేపర వెంకటేశ్వరరావు మాటూరి రాధాకృష్ణ కటికి రాధాకృష్ణ, గంటా లక్ష్మణరావు ఎర్రావుల బాబురావు కోటబోతుల రామారావు స్థానిక ప్రకాశం, వివిఎస్ఎన్, సాయి రాకేష్ విద్యాసంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జానపద కళలు&సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా గంగులయ్య నియామకం.

### శుభాకాంక్షలు తెలియ జేసినా కొయ్యూరు మండలజన సేన, అధ్యక్షులు సాగిన బుజ్జి బాబు



జనసముద్రం న్యూస్,ఆగస్టు తేది 13:

అల్లూరిజిల్లా రాష్ట్రజాన పదకళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా నియమితులైన వంపూరి గంగులయ్యకుకొయ్యూరు జనసేన మండల అధ్యక్షుడు సాగిన బుజ్జిబాబు కలిసి శు భాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా తెలుగు జానపద కళల సంరక్షణ గురించి చర్చించడం జరిగిందని,సాగిన బుజ్జిబాబు తెలియజేసారు.ఈ విషయంలో గంగులయ్య సానుకూలంగా స్పందించినట్లు బుజ్జి బాబు తెలిపారు.

## సొసైటీ చైర్మన్లు ప్రమాణ స్వీకారోత్సవం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ఆగస్టు 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారాకతిరుమల మండలంలోని రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సొసైటీలను అభివృద్ధి పథంలో నడిపించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఏఎంసి చైర్మన్ యుద్దనపూడి బ్రహ్మరాజు అన్నారు. జి. కొత్తపల్లి సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు రేగంటి రాంబాబు మరియు రామన్నగూడెం సొసైటీ చైర్మన్ గా బొబ్బ వెంకట రామారావు లతో ప్రమాణ స్వీకరణాన్ని చేయించారు .చైర్మన్లు మాట్లాడుతూ రైతులకుఅందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తూ సహకార సంఘాన్ని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు . అనంతరం సొసైటీ చైర్మన్లు కు సత్కరించి స్వామివారి చిత్రపటం మరియు స్వామివారి ప్రసాదాన్ని అందజేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ .ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , తిరుమల పాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు , సీనియర్





నాయకులు దేవరపల్లి వీరస్వామి చౌదరి ,మోగతడకల శ్రీనివాసరావు , ఏపూరి దాల్లయ్య , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గురజాల చందర్రావు ,రేగంటి వెంకటేశ్వరరావు ,పాతూరి సహృదయ, కొత్తపల్లి సర్పంచ్ శ్రీహరి , ఎలమంచి బాబి, బొట్ల సాయి, మధ్యాహ్నపు దుర్గారావు,పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్యతతో మహాబలం

- దరిపల్లి ప్రవీణ్ కుమార్, కన్వీనర్
- కుమ్మరి సంఘం వలిగొండ మండలం కమిటీ ఎన్నిక .

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

వలిగొండ మండలంలోని మార్కెట్ యార్డ్ నందు మండల కమిటీ సమావేశం జరిగినది.
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ పాల్గొన్నారు.
వలిగొండమండలకమిటీనిఏకగ్రీవంగా 24 గ్రామాల కుమ్మరుల సమక్షంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారి అధ్యక్షతన ఎన్నిక జరిగింది.
ఈ సందర్భంగా వలిగొండ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులను ఐక్యంగా ఉంచడమే నా లక్ష్యమని, ఇప్పటివరకు మన యాదాద్రి భువనగిరి జిల్లా లోని 17 మండలాలకు ఈ రోజు జరిగిన వలిగొండ మండల కమిటీ తోటి మొత్తం 16 మండలాలు విజయవంతంగా పూర్తయ్యాయని ఇంకా ఒక బొమ్మలరామారం మండలం మాత్రమే మిగిలి ఉందని అన్నారు. కుమ్మరులంతా ఐక్యంగా ఉండాలని కుమ్మరులు రాజకీయాల్లో ఎదగాలని గ్రామ దేవతల దగ్గర పూజారిగా మన కుమ్మరులు



ఉన్నందుకు మనం ఎంతో గర్వించాలని, బీసీ బీ లో ఉన్న కుమ్మరులను బిసి ఏ లోకి మార్చే వరకు పోరాడాలని, మన హక్కులు సాధించేవరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. తదనంతరం వలిగొండ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు వలిగొండ మండల అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వలిగొండ మండలంలోని ప్రతి గ్రామం తిరిగి మన కుమ్మరి సంఘం అభివృద్ధికి కచ్చితంగా నా యొక్క సేవలు అందిస్తానని అన్నారు. ఎన్నుకోబడిన మండల కమిటీ కార్యవర్గం వలిగొండ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు ఆరూరి వెంకటేశం, పాలేర్ల మహేష్ ఉపాధ్యక్షులుగా బేతాళ మల్లేష్ ఓరుగంటి సాయికిరణ్, గంగదారి నరసింహ మీడియా అభ్యర్థి, మండల సహ కార్యదర్శి పరశురాములు, దానయ్య ,



గంగదారి విక్రమ్ కోశాధికారి నానచర్ల ఆంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, సభ్యులు తాడూరి రాజ్ కుమార్ తోపాటు గంగదారి జంగయ్య, నాన చెర్ల రమేష్, గంగాధారి దయాకర్, గంగాధర వెంకటేశం, పల్లెర్ల నరేష్, నానాచర్ల గణేష్, ఆరూరు వెంకటేష్, రామలింగస్వామి మల్లేష్ అంజయ్య నరసింహ మల్లేశం శేఖర్ పరశురాములు గంగాధర దేవేందర్ బేతాళ సోమయ్య, గంగ దారి యాదగిరి నరసింహ,విక్రం, మాదుగుల దానయ్య, మహేష్ సురేష్ ,నరసింహ, మల్లయ్య , అబ్బయ్య మరియు వలిగొండ మండలంలోని 24 గ్రామాల నుండి కుమ్మరులు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడే ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికల కౌంటింగ్

### బ్యాలెట్ బాక్సుల్లో తేలననున్న అభ్యర్థుల భవితవ్యం అందరి దృష్టి ఒంటిమిట్టపైనే

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 13:

ప్రతిష్టాత్మకంగా జరిగిన ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికల కౌంటింగ్ ఈనెల 14న గురువారం కడపలో ఉర్దూ యూనివర్సిటీలో జరగనుంది.
బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. జడ్పీటిసి ఉప ఎన్నికల్లో 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్న ప్రధానంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది ఒంటిమిట్ట మండలంలో 30 పోలింగ్ బూతులు 24 606 ఓట్లు ఉన్నాయి మంగళవారం జరిగిన ఎన్నికల్లో 20062 ఓట్లు పోలయ్యాయి.81 .53 శాతం నమోదయింది ఇందులో పురుషులు 9755 మహిళలు 10307 బ్యాలెట్ పేపర్ ద్వారా ఓట్లు వేశారు పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టి జడ్పీటిసి ఉప ఎన్నికలపై పడింది ముందుగా






వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారంలో దూసుకుపోయారు కాగా రాష్ట్ర స్థాయి మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీసీ జనార్దన్ రెడ్డి మంత్రి ఫరూక్ ఒంటిమిట్టలో మకాం వేసిపరిస్థితిని తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మార్చుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజులు తెలుగుదేశంపార్టీకిఅనుకూలపవనాలను మార్చడానికి కృషి చేశారు తెలుగుదేశం పార్టీలో వర్గపరు ఉన్నప్పటికీ అన్ని వర్గాలు పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు ఓటుకు తెలుగుదేశం పార్టీ తరఫున 3 వేల రూపాయలు పంచితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2 వేలు రూపాయలు పంపిణీ చేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ పార్టీ వైపు ఓటర్లను ఆకర్షించేలా చేశారు. పోలింగ్ రోజున మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు లు ఏకపక్షంగా ఓటింగ్ జరుపుకున్నారని వైసీపీ నేతలు ఆరోపించారు వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను కనీసం నామినేషన్ వేయకుండానే దౌర్జన్యంగా ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నుకున్నారని మంత్రి ఆరోపించారు ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికల కౌంటింగ్ లో ఎవరు విజేతలు అవుతారో వేచి చూడాలి

## యువతను శక్తివంతం చేసి ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించండి




జనసముద్రం న్యూస్,ఆగస్టు 13
జ్ఞానాపురం,విశాఖపట్నం, :

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 12న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు, యువతను వారి సహకారాలు, సవాళ్లు మరియు సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ యొక్క ఎన్ ఎస్ ఎస్ యూనిట్ పొలిటికల్ సైన్స్ విభాగంతో కలిసి "ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం యువత సాధికారత" అనే అంశంపై ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారిచే ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ హేమను గౌరవ అతిథిగా ఆహ్వానించారు.
ఈ సంవత్సరం ఐవైడి యొక్క థీమ్ "ఎస్డీజీలు మరియు అంతకు మించి స్థానిక యువత చర్యలు" అనిడాక్టర్మాణిక్యకుమారివిద్యార్థులకుతెలియజేశారు , ఐక్యరాజ్యసమితి పేర్కొన్నట్లుగా ప్రపంచ ఆశయాలను సమాజ-ఆధారిత వాస్తవికతలలోకి అనువదించడంలో యువత యొక్క ప్రత్యేక పాత్రను హైలైట్ చేస్తుంది. విద్యార్థులను ఉద్దేశించి పొలిటికల్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. రమేష్ మాట్లాడుతూ, నేడు ప్రపంచవ్యాప్తంగా యువత శక్తి, సామర్థ్యం మరియు బాధ్యతలను గుర్తించడానికి అంకితమైన రోజు. యువత రేపటి నాయకులు మాత్రమే కాదు, నేటి మార్పును సృష్టించేవారు కూడా. యువత శక్తి, సృజనాత్మకత మరియు ఈ శక్తి మన ప్రతిభను వ్యక్తిగత విజయం కోసం మాత్రమే కాకుండా, మన సమాజ పురోగతికి కూడా ఉపయోగించుకునే బాధ్యత. భారతదేశంలో, మనం ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభాతో ఆశీర్వదించబడ్డాము. యువత దేశానికి వెన్నెముక. పేదరికం, వాతావరణ మార్పు, నిరుద్యోగం మరియు అసమానత వంటి సమస్యలను పరిష్కరించే దిశగా మన నైపుణ్యాలను ఉపయోగించుకుంటే మనం ఎలాంటి ప్రభావాన్ని చూపగలమో ఊహించండి. స్వామి వివేకానంద మరియు డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం వంటి గొప్ప నాయకులు ఎల్లప్పుడూ యువత శక్తిని విశ్వసించారు. డాక్టర్ కలాం "కలలు కనండి, కలలు కనండి. కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయిమరియుఆలోచనలుచర్యలోఫలితమవు తాయి అన్నారు." బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండటానికి, వైవిధ్యాన్ని గౌరవించడానికి, మన పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి మరియు మన సమాజానికి సానుకూలంగా తోడ్పడటానికి మనం ప్రతిజ్ఞ చేద్దాం అన్నారు.
తరువాత, కొంతమంది విద్యార్థులు ఓపెన్ ఫోరమ్ చర్చలో భాగంగా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం యువత చర్యలపై మాట్లాడారు. విజేతలకు మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు ప్రదానం చేశారు.మెరుగైనరేపటి కోసం అధ్యాపకులు మరియు విద్యార్థుల నిబద్ధతను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ అభినందించారు.

## అల్లూరి జిల్లాలోనే కాఫీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి.

### మాకవరపాలెంలో ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఏవిధంగా లాభం చేకూరుతుంది.

జనసముద్రం న్యూస్,ఆగస్టు తేది 13

అల్లూరి సీతారామరాజు జిల్లాలో పండించే కాఫీకి ఒక ప్రత్యేకత ఉందని,అరకు వ్యాలీ కాఫీ దాని సేంద్రీయనాణ్యతవల్లదేశవ్యాప్తంగాఅంతర్జాతీయంగా గుర్తింపు పొందిందని,దేశ ప్రధానమంత్రి పార్లమెంట్‌లో ఈ కాఫీని కొనియాడడం అల్లూరి జిల్లా కాఫీ రైతులకు దక్కిన గౌరవం అని,కాఫీకి ఉన్న ప్రత్యేకతను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాఫీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం గిరిజన రైతులకు హర్షదాయకం.అయితే దానిని మాకవరపాలెంలో ఏర్పాటు చేస్తామని చెప్పడం హర్షించదగినది కాదని వైసీపీ జిల్లా ఐ టీ విభాగం అధ్యక్షులు నీలాపు సూరిబాబు అన్నారు.ఈ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ కాఫీ ప్రాసెసింగ్ సెంటర్‌ను అల్లూరి జిల్లాలోనే ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో 90% గిరిజనులు అటవీ, వ్యవసాయ,ఉద్యాన ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారని, కాఫీ,మిరియాలు,పసుపు వంటి సేంద్రీయ పంటలు మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పటికీ,దళారీల వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదని అన్నారు.జిల్లాలో ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే,రైతులు స్వయంగా కాఫీని ప్రాసెస్ చేసి ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉందని అన్నారు.
మాకవరపాలెంలో కాఫీ ప్రాసెజింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే దళారీ వ్యవస్థ బలపడి రైతుల కంటే దళారిలే లాభపడే అవకాశం ఉందని,మా జిల్లాలో ప్రాసెజింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తే గిరిజన నిరుద్యోగులకు ఉపాధి పొందే అవకాశం ఉందని నీలాపు సూరిబాబు ఆందోళన వ్యక్తం చేశారు.కనుక అల్లూరి జిల్లాలోనే ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులు నేరుగా మార్కెట్‌కు ఉత్పత్తులు సరఫరా చేసి ఆర్థికంగా బలోపేతం కావచ్చు.ఇది గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక,స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ప్రభుత్వం ఈ విషయంలో రైతుల అభిప్రాయాలను



పరిగణనలోకి తీసుకోవాలని,కాఫీ రైతుల అభిష్టం మేరకు చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,ఆగస్టు14.2025

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభను జయప్రదం చేయండి.




జనసముద్రం న్యూస్ ఆగస్టు 13
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి

ఒంగోలు పట్టణంలో 23,24,25 తేదీల్లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గోలిమే బాల యేసు పిలుపునిచ్చారు.
ఈ మేరకు ద్వారకాతిరుమల సిపిఐ మండల పార్టీ కార్యాలయం వద్ద మహాసభల గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల యేసు మాట్లాడుతూ 23వ తేదీన భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని పెద్ద సంఖ్యలో ద్వారకాతిరుమల మండలం నుంచి
ఒంగోలులో జరగబోయే మహాసభలకు ఊరుకో బండి కుటుంబానికి ఇద్దరు చొప్పున తరలి రావాలని కోరారు. దేశంలో,రాష్ట్రంలో పార్టీ నిర్మాణం ప్రజా పోరాటాలు భవిష్యత్ కార్యక్రమం రాష్ట్ర మహాసభల్లో చర్చించి రూపొందిస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తిమ్మాపురం కార్యదర్శి ఎడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, చిన్ని కృష్ణ, ఏపూరి రత్తయ్య, ఏపూరిగిరి,ఎడ్లపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి

### ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణమే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించిన మంత్రి మండిపల్లి

రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 13

బుధవారం రోజు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.
ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పాలఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు మరియు కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి గజమాలతో, పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..



## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.

### రాయచోటి లో ఇర్ఫాన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ప్రారంభంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి



రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 13

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం ఉదయం రాయచోటి పట్టణం లోని గాలివీడు రహదారి మార్గంలో ఇర్ఫాన్ చే ఏర్పాటైన ఇర్ఫాన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ప్రారంభంలో ముఖ్య అతిధిగా మోహన్ రెడ్డి పాల్గొన్నారు.పట్టణంలో అధునాతన వసతి సౌకర్యాలుతో ఆసుపత్రులు ఏర్పాటవుచుండడం హర్షదాయకమని మోహన్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా బయారెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, టెలికాం సభ్యుడు అబుజర్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, స్టేట్ యూత్ కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి,యూత్ కొత్తపల్లె ఇంతియాజ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సగినాల శివ శంకర్, పవన్ ,అర్షాద్, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## డా" కాకాని తరుణ్ ఆధ్వర్యంలో గుణదల మండలంలో

### 500 విద్యార్థులచే భారీ హర్ ఘర్ తిరంగా ర్యాలీ

జనసముద్రం న్యూస్,విజయవాడ ప్రతినిధి
ఎన్టీఆర్ జిల్లా విజయవాడ:

మన భారతదేశ గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ , ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ గారి సూచనల మేరకు, ఆగస్టు 13, బుధవారం ఉదయం 9 గంటలకు గుణదల మండలంలో తిరంగ ర్యాలీని విజయవాడ తూర్పు గుణదల మండల శక్తి కేంద్ర ప్రముఖ్ మరియు గుణదల మండల తిరంగా యాత్ర ఇన్చార్జి డాక్టర్ తరుణ్ కాకాని నిర్వహించారు .
వేదిక ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నర్సింగ్ కళాశాల ప్రవేశ ద్వారం. ఈ కార్యక్రమానికి మాచవరం పోలీస్ స్టేషన్ అనుమతి పొందారు. 500 మంది విద్యార్థులు మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు . స్నాక్స్, జెండాలు మరియు బ్యానర్లు, మీడియాతో పాటు ఏర్పాట్లు చేయబడ్డాయి.
ఈ ర్యాలీలో ఏ.పీ బి.జె.పి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి శ్రీ బి.ఎల్. ఎన్ పవన్ జీ , ఏ.పీ బి.జె.పి వారధి కార్యక్రమ ఇంఛార్జి కిలారు దిలీప్, బి.జె.పి ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ పైలా సురేష్ , బి.జె.పి ఎన్టీఆర్ జిల్లా మాజీ సెక్రటరీ ఇమ్మడి సుమతి , గుణదల మండల సీనియర్




నాయకులు జాస్తి సతీష్ , గుణదల మండల అధ్యక్షులు ఎన్.పవన్,పురుషోత్తం,గుణదల మండల ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి తులసి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శేషమ్మ, అధ్యాపకులు శ్రీదేవి మరియూ ఇతర నాయకులు, విద్యార్థులు, ఎన్జీవోలు పాల్గొని విజయవాడలోని మహానాడు సర్కిల్లో తొలిసారిగా తిరంగ మానవ వలయాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## రాష్ట్ర పాల ఎకరి, సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర నాయుడు

### శుభాకాంక్షలు తెలియజేసిన లక్కిరెడ్డిపల్లె పాల ఏకిరి నాయకులు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రంన్యూస్ ఆగస్టు 13

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిన్నటి రోజున పాలయకిరి మరియు ఏకిల సంక్షేమ అభివృద్ధి చైర్మన్గా ఎన్నిక కాబట్టే నటువంటికందుకూరి నాగేశ్వర నాయుడును లక్కిరెడ్డిపల్లి నుంచి పాలయగిరి నాయకులు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు
భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలీ అనిమనస్పూర్తిగాకోరుకుంటున్నాముఅని తెలియజేశారు లక్కిరెడ్డిపల్లి పాలఏకిరి సంఘ నాయకులు మరియు జిల్లా జనరల్ సెక్రటరీ చిట్ రాజు మల్లికార్జున నాయుడు నారే వీరభద్ర నాయుడు, కోటి నాగార్జున నాయుడు, గురిగింజ కుంట భాస్కర్ నాయుడు, గురిగింజ కుంట వెంకట నాని, గురిగింజ కుంట ప్రేమ్ సాగర్, గురిగింజ కుంట సాయికుమార్ మరియు తుమ్మల వెంకటరమణ నాయుడు , జై శంకర్ నాయుడు కలిసి శలువ పూల హారంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం కారణంగా మాతా,

### శిశు మరణాలు సంభవిస్తే సంబంధిత వైద్యులు, వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు

**-హై రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**
**- మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:

ఏలూరు, జిల్లాలో వైద్యులు, సిబ్బంది కారణంగా మాతా, శిశు మరణాలు సంభవిస్తే, సదరు వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా మాతా, శిశు మరణాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల సమయంలో జిల్లాలో సంభవించిన మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏతల్లీ జన్మనిస్తూ మరణించకూడదు, ఏ బిడ్డా జన్మిస్తూ మరణించకూడదనే లక్ష్యంతో వైద్యాధికారులు పనిచేయాలన్నారు. గత ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల కాలంలో జిల్లాలో 3 మాతా మరణాలు, 54 శిశు మరణాలు సంభవించాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.
రక్తహీనత, పౌష్టికాహార లోపం, వివిధ ఆరోగ్య సమస్యల కారణంగామాతా, శిశు మరణాలు సంభవిస్తుంటాయని, ఆలా జరగకుండా మహిళ



గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతి ఆశా, ఆరోగ్యకార్యకర్త, హెల్త్ సూపర్ వైజర్ నిరంతరంవారికిఅందుబాటులోఉంటూఎప్పటికప్పు డు ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు.
అలాగే ఐసిడిఎస్ సిబ్బంది పౌష్టికాహారం అందిస్తూ రక్తహీనత లేకుండా చూచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదైన గర్భిణులకు ముఖ్యంగా హై రిస్క్ గర్భిణీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనతతో బాధపడే వారిపై ప్రత్యేక దృష్టి సారించలన్నారు. హై రిస్క్ కేసులను సమీపంలోని మంచి సిహెచ్ సి లేదా ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు.



బరువు ఎక్కువవున్న(ఓబిసిటి) గర్భిణీల విషయంలో బరువు తగ్గేలా అవగాహన పరచాలన్నారు. ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రివెంటబుల్ మరణాలు సంభవించినసందర్భాల్లో సీనియర్ వైద్యాధికారులతో విచారణచేసి కేసు స్టడీ చేయాలన్నారు. గర్భిణీలకు ప్రసవం అయ్యేవరకు మంచి పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు, గర్భిణీలకు, పుట్టిన పిల్లలకు నిర్దేశించిన సమయంలో వ్యాధినిరోధక టీకాలు వేయించాలన్నారు.
సమావేశంలో డిసిహెచ్ఎస్డా. పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా. పి . జె. అమృతం,, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, ఐసిడిఎస్ పిడి పి.శారద, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, పలువురుమెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

కుందుర్పి, ఆగస్టు 13, జనసముద్రం న్యూస్.

పేద ప్రజల కోసం నిరంతరం పరితపించి పనిచేసే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క భారతదేశ కమ్యూనిస్టుపార్టీఅని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మలయ నూరు గ్రామ పంచాయతీ లోని వడ్డె పాలెంలో సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆ గ్రామ సిపిఐ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాలూకా సహాయ కార్యదర్శి, వై, గోపాల్, జిల్లా సమితి సభ్యులు, మహదేవ్ , కంబదూరు మండల పార్టీ నాయకులు, మురళి , కుందుర్పి మండల కార్యదర్శి ,శివలింగప్ప, కుందుర్పి పట్టణ కార్యదర్శి, శ్యాముల్, మండల సహాయ కార్యదర్శులు ,రాందాస్, ఈరన్న, సీనియర్ కామ్రేడ్, హరిదాసు ,



మండల కమిటీ సభ్యుడు ,మధు, రాజ్ కుమార్, రవి, విరుపాక్షి, రఘువీర్ ,భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవంను కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చిన్నంపల్లి శినమజ్జనపల్లి నుంచి కంబాలపల్లి వరకు పాడైన రహదారిని వెంటనే నిర్మించాలంటూ, నినాదాలుతో నినదించారు . అనంతరం రోడ్ షో చేయడం జరిగింది. అధికార పార్టీ దీని పై చొరవ తీసుకొని రోడ్డును వెంటనే వేయాలని కోరారు. పేద ప్రజల కోసం ఇచ్చిన హామీలను ఆచరణలో సఫలం చేయడంలో విఫలమవుతున్నాయని వారి విమర్శించారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలపైన సిపిఐ ఆధ్వర్యంలో సమరసిడి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వడ్డేపాలెం శాఖ కార్యదర్శిగా ,మంజు, సహాయ కార్యదర్శిగా, యువరాజ్ గోపాల్, కోశాధికారి గా ఏడు మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

## రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసురావడం లక్ష్యం

### - రైతుసాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ అధికారి రాథోడ్ ప్రవీణ్





జనసముద్రం న్యూస్ ఆగస్టు 13
ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల ప్రతినిధి.

సంవత్సరంలో రాష్ట్రంలోని 3. 5 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోని తీసుకురావడమే లక్ష్యంగా రైతు సాధికార సంస్థ పనిచేస్తోందని రాష్ట్ర రైతు సేవాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ అధికారి రాథోడ్ ప్రవీణ్ చెప్పారు. ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట వద్ద ఉన్న బయో రిసోర్స్ సెంటర్ యూనిట్ లో ఎన్టిఆర్, ఏలూరు , కృష్ణా, పశ్చిమ గోదావరి మరియు తూర్పు గోదావరి జిల్లాల నుండి వచ్చిన 50 మంది బయో రిసోర్స్ సెంటర్ యజమానులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా రాథోడ్ ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తీర్ణాన్ని పెంచే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.
సర్వ మానవాళికి ఆరోగ్యాన్ని అందించే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ మొగ్గు చూపేలా వ్యవసాయశాఖాధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మరిన్ని బయో రిసోర్స్ సెంటర్ ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి నిపుణులైన రిసోర్స్ ట్రైనర్లు శిక్షణ అందించి వారి ద్వారా బయో రిసోర్స్ సెంటర్ యజమానులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వినియోగంలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం వంటి జీవ ఉత్ప్రేరకాల తయారీ మరియు వాడకంపై నిపుణులు ప్రాక్టికల్ శిక్షణను అందిస్తారని, అదనంగా, బీఆర్సి యూనిట్లను బలోపేతం చేయడం, దీర్ఘకాలం పాటు స్థిరంగా నిర్వహించేందుకు అవసరమైన వ్యూహాలపై కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్ర సందర్శన సమయంలో "ఏటీఎం" అనే 20 సెంట్ల నమూనానుచూపించగా,ఏడాదిపొడవునావ్యవసాయ ం ద్వారా ఆదాయం పొందగలిగే విధానాలను, అంతరపంటలు, పీఎండీఎస్, మరియు 365 రోజుల గ్రీన్ కవర్ (బయోమాస్ ద్వారా మట్టిని ఆరోగ్యంగా ఉంచడం) వంటి నమూనాలను ప్రదర్శించారు.
అలాగే, ఔషధ మొక్కల ప్రయోజనాలు, వాటి జీవ ఉత్ప్రేరకాల తయారీలో వినియోగం మరియు మానవ వైద్యంలో ఉపయోగాలపై కూడా అవగాహన కల్పించారు.
శిక్షణా కార్యక్రమంలోఏలూరు ప్రకృతి వ్యవసాయం డిపిఎం వెంకటేష్, బయో రిసోర్స్ సెంటర్ యజమానులుగోపాల్కృష్ణ మరియు వెంకటరత్నాజీ, డి పి యమ్ యు నుండి జతిన్ (కమ్యూనికేషన్ ఇంటర్న్),యస్ పి యమ్ యు బృందం సభ్యులు పాల్గొన్నారు. వారు జీవ ఉత్పత్తుల నాణ్యత, బీఆర్సి యూనిట్ల నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం వల్ల నేల మరియు మానవ ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై మార్గనిర్దేశం చేశారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం - ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

### ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై మార్గదర్శకాలు జారీ..



జనసముద్రం న్యూస్ ఆగస్టు 13
ఏలూరు జిల్లా ప్రతినిధి ఏలూరు

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15వ తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్టు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించడం జరిగిందన్నారు.. వారి ఆదేశాల మేరకు ఇటువంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణ రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం జనవరి నెలలోనే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు.. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలుపరిచేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేఅవకాశాన్నికల్పించడంజరుగుతుందన్నారు.. ఈనెల ఆగస్టు 15వ తేదీన ఈ పథకం అమలుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.. కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముందు మహిళలకు ఎన్నో స్కీములు చెప్పామని, దానిలో ఉచితబస్సుపథకానికిమహిళలుమొగ్గుచూపారన్నారు. . రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా జీరో టికెటింగ్ విధానం అమలు చేస్తున్నట్లు జోనల్ చైర్మన్ తెలిపారు.. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్, లో ఈ పథకం అమల్లో ఉంటుందని జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు స్పష్టం చేశారు..

# జయప్రదమైనభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13**
**బ్యూరో చీఫ్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా**

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం ఘనంగాజరిగింది.

ఈ సమావేశం జిల్లాలోని అన్ని మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం జరిగిన హాలు పార్టీ క్యాడర్ తో కిక్కిరిసింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ విభాగం నుండి జాతీయ కార్యనిర్వాహకులు మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ గంటా వినయ్ హాజరై, పార్టీ బలోపేతానికి నూతన వ్యూహరచన, గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు బలోపేతం, యువతకు అధిక ప్రాధాన్యం కల్పించడం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు.






సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రము లోని అన్ని జిల్లా ల సరసన భద్రాద్రి కొత్తగూడెం సమావేశం కూడా జయప్రదంగా ముగిసింది. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధసంఘాలఅధ్యక్షులునాయకులు, మహిళాకాంగ్రెస్,యువజనకాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో రాబోయే పార్టీ కార్యక్రమాల రూపురేఖలు, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించే చర్యలు, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడం వంటి అంశాలపై చర్చ జరిగిందని. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తెలిపారు.

# విద్యా విధానాలలో పిల్లలకు క్రమ శిక్షణ ప్రతమం
# జన్నారం మండలం తాజా మాజీ జెడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్






**ఖానాపూర్ నియోజకవర్గం**
**జన సముద్రం న్యూస్ ఆగస్టు 13:**

మంగళ రోజున పైడిపల్లి గార్డెన్స్ మందపల్లిలో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు జరుపుకున్నారు. జన్నారం మండలం పొనకల్ గ్రామం లోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమములో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ మరియు మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ప్రసంగిస్తూ, చదువుతో పాటుగా క్రమశిక్షణ ఎంతో అవసరమని, క్రమశిక్షణ లేని వారు దారం తెగిన గాలిపటం తో సమానమని అన్నారు.

క్రమశిక్షణ కల్గిన వారు ఉన్నత శిఖరాలు అధిగమిస్తారని అన్నారు.

విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని, అదేవిదంగా మీ తల్లిదండ్రులకు,అధ్యాపకులకు,యాజమాన్యానికి మంచిపేరు తేవాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు అందరూసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుని మొదటి సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు రెండవ సంవత్సర విద్యార్థులు హృదయపూర్వక స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమములో డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పాలగోరీల గూడెంకు సంబంధించిన ఆదివాసీల సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం
# పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13:**

పాలగోరి గూడెం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే కు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది కవ్వాల్ అభయారణ్యంలోని పాలగోరి గూడెం ఆదివాసి ప్రజలకు 112 సర్వే నెంబర్ లో హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు వారి గుడిసెలను అక్రమంగా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ తొలగించారు కాబట్టి ఆ గ్రామ ఆదివాసి ప్రజలకు రెవెన్యూ అధికారులు హద్దులు గీసి పక్క ఇల్లు నిర్మించి వారికిశాశ్వత పరిష్కారం చూపాలని వారి పైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎమ్మెల్యేని కోరారు

ఆదివాసులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే చొరవ చూపించాలనికోరారుఎమ్మెల్యేకూడా సానుకూలంగా స్పందించారు అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ మాట్లాడుతూ త్వరలో దీని పై అధికారులతో మాట్లాడి పాలగోరీల గూడానికి సంబంధించిన ఆదివాసీల కాలనీ నిర్మాణానికై చర్చించి వారికి ఉన్న సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని



హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో పి డి ఎస్ యు జన్నారం మండల నాయకులు పాల్గొన్నారు

# నల్ల బెల్లం మరియు పటికను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 13**

మహబూబాబాద్, ఎక్సైజ్ గూడూరు పోలీస్ స్టేషన్ మరియు పోలీస్ సబ్ డివిజన్ మహబూబాబాద్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లలో దాదాపు గత సంవత్సరం నుండి నాటు సారాయి తయారీ కొరకు రవాణా చేస్తూ పట్టుబడినటువంటి (500) క్వింటాళ్ల నల్ల బెల్లం మరియు (50) క్వింటాళ్ల పటిక ను వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు ఆదేశాల మేరకు మరియు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ గార్ల ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ సమీపంలో గల మున్నేరు వాగు ప్రవాహంలో





మరియు బయ్యారం, డోర్నకల్ మండలాలలో ప్రవహిస్తున్నటువంటి మున్నేరు వాగులో అట్టి నల్ల బెల్లం మరియు పటికను పారవేసి ధ్వంసం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మహబూబాబాద్ రూరల్ సిఐ, డోర్నకల్ సీఐ, బయ్యారం-గార్ల సీఐ లు, ఎస్సైలు మరియు మహబూబాబాద్, గూడూరు ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణస్వీకారం.




**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు.


ఎన్నికైన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య ప్రమాణస్వీకారం చేయించారు.

గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ శాయశక్తులా కృషి చేయాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.14)జనసముద్రం న్యూస్**

భువనగిరి మండలం రాయగిరి నాయకులు మల్లయ్య యాదవ్ కుమారుడు బాలనర్సింహ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఎమ్మెల్యే వెంట భువనగిరి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,

బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మండల అధ్యక్షులు జనగాం పాండు,మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, తదితరులు పెళ్ళికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సతీష్ రెడ్డి భౌతికాయానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 13:**

కల్పనా యూనిచెరువు గ్రామం మూగిరెడ్డి పల్లి లో విషాదం నెలకొందివైస్సార్సీపీ నాయకులు బొమ్ము ఈశ్వరరెడ్డి కుమారుడు సతీష్ రెడ్డి ఈ రోజు ఆకాశ్మీకంగా మరణించారు.

స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని సతీష్ రెడ్డి పార్థివాదేహాని సందర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యలను ఓదార్చారు.మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బరెడ్డి,జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# హలో మాల-ఛలో ఢిల్లీ' కరపత్రాన్ని ఆవిష్కరించిన -మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా రిపోర్టర్ ఆగస్టు 13:**

కంకిపాడు: మాల మహానాడురాష్ట్రఉపాధ్యక్షులు గోగులమూడి రాజు అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు డా-జాన్ పాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని లాక్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హలో మాల- చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్రఉపాధ్యక్షులుగోగులమూడి రాజు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన ఆర్డినేన్స్ ను రద్దు చేయాలని, ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వంలోని కీలక శాఖలో ఉన్న మాలాలను లూప్ లైన్లలో వేసి మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని, పలు కీలక అంశాలపై ఢిల్లీలో ఈ నెల19 నుంచి 21వ తేదీ వరకు జరిగే ధర్నా కార్యక్రమానికి మాలలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వర్రె చిట్టిబాబు, సిరివెళ్ల చిట్టిబాబు,మాచర్ల రవి, సరిహద్దు ఆంతోని, సవలం మునిస్వామి,రాంబాబు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(ఆగస్టు.13)జనసముద్రం న్యూస్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ సర్పంచ్ కారంగుల శంకర గౌడ్ కుమార్తె జవహర నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ నిహారిక వెంకట్ గౌడ్ ల వివాహం ఈసీఐఎల్ వర్ల కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎఫ్ఎస్సిఎస్ మాజీ ఛైర్మెన్ గౌంగల్ల స్వామి కురుమ పుత్రుడు మధుసూదన్ - ప్రజ్ఞల వివాహం అవుషాపూర్ రాక్ ఎంక్లవే కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. పోచారం మున్సిపల్ వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదరి వెంకటేష్ ముందిరాజ్ కుమార్తె నిరోషా - సాయిరాం ముదిరాజ్ ల వివాహం డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదులాబాద్ లో వైభవంగా నిర్వహించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వాస్తవ్యులు వంగేటి బాల్ రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి - అభిజ్ఞ రెడ్డి ల వివాహ వేడుకలు దేవి జెన్వికన్వెన్షన్‌దేవరయంజాల్‌లోఘనంగానిర్వహించారు.

ఘట్కేసర్ మున్సిపాలిటీ వాస్తవ్యులు అబ్బసాని రవీందర్ యాదవ్ కుమారుడు ధీరజ్ యాదవ్ - మేఘన ల వివాహం ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ ఎన్ ఎఫ్ సి నగర్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తదితర నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి కుటుంబసభ్యులకుశభాకాంక్షలుతెలియజేయడంజరిగింది.

# ఆపదలో ఉన్న మహిళను కాపాడిన లేక్ పోలీసులు




**జనసముద్రం న్యూస్ కరీంనగర్, ఆగస్టు13**

లోయర్ మానేరు డ్యామ్ రిజర్వాయర్ లో ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను లేక్ పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మల్యాల రాజేశ్వరి (43) భూ సమస్యల కారణంగా మనస్తాపంచెందిఆత్మహత్యచేసుకోవడానికిప్రయత్నించింది .ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ అప్రమత్తమై ఆమెను ఆత్మహత్య ప్రయత్నం నుంచి కాపాడారు. అనంతరం ఆమెను లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తీసుకువచ్చి, కౌన్సిలింగ్ నిర్వహించారు.

అప్పటికే ఆమెపై చందుర్తి పోలీస్ స్టేషన్లో అదృశ్యం కేసు నమోదైనట్లు గుర్తించి,అక్కడి పోలీసులకు అప్పగించారు. ఆపదలో ఉన్న మహిళను కాపాడిన హోంగార్డు హఫీజ్ బేగ్ ధైర్యసాహసాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు 13)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.10,000/-వేల రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన దేవరకొండ అలియాస్ పంపరి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంకూరి బాలయ్య,ఆముదాల చంద్రయ్య గౌడ్,గ్రామ యువకులు పంపరి భాస్కర్,పంపరి మధు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండండి, బోనాకల్ ఎస్సై పొదిలా వెంకన్న




**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 13:**

మండలంలో గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా తడిసిన కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, మట్టి గోడలకు దూరంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగండి, దోమలు లేకుండా చూసుకోండి, ఇంకొక రెండు రోజులు భారీ వర్షాలకు కురిసే అవకాశం ఉంది అని, అవసరమైతే తప్ప బయటికి రావద్దు అని, రోడ్లు, లోటట్టు ప్రాంతాలలో భారీగా నీళ్లు నిలిచే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని, అత్యవస అవసర సమయంలో డయల్ 100 కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందించాలని, కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఈ సందర్భంగా వారు బోనకల్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram